వ్యవసాయం

ఎ) **హరిత విప్లవం:** పంటల ఉత్పత్తిని పెంచడం, అధిక దిగుబడినిచ్చే సంకర జాతి రకాలను అభివృద్ధి చేయడమే **'హరిత విప్లవం'**. ఇది దేశ వ్యవసాయ రంగంలో మౌలికమైన మార్పును తీసుకొచ్చి వ్యవసాయాభివృద్ధిని కలిగించింది.

బి) **శ్వేత విప్లవం:** వివిధ అభివృద్ధి పథకాల ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడమే **''శ్వేతవిప్లవం''**

సి) **నీలి విప్లవం:** దేశంలో చేపల ఉత్పత్తిని పెంచడమే **''నీలి విప్లవం''** .

డి) **వాణిజ్య పంటలు:** జీవనానికి కాక అధిక లాభార్జన కై పండించే పంటలు **''వాణిజ్య పంటలు''**. ఈ పంటల ఉత్పత్తులు వివిధ పారిశ్రామిక ముడి పదార్థాలుగా ఉపయోగపడతాయి
ఉదా।। పొగాకు, తేయాకు.

ఇ) **ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్టు:**
పాల ఉత్పత్తిని పెంపొందించేందుకు జాతీయ డైరీ అభివృద్ధి బోర్డు 1970 లో పారంభించిన కార్యక్రమం ''ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్ట్''. గ్రామీణ పాల ఉత్పత్తిదార్లను నగర వినియోగదారులతో కలపడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం.

ముఖ్యాంశాలు:

- భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. దేశ జాతీయాదాయనికి వ్యవసాయమే మూలాధారం. ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయమే.
- వ్యవసాయం ఎక్కువగా ఋతుపవనాలపై ఆధారపడి ఉంది. భారతీయ వ్యవసాయ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది
- ఖరీఫ్, రబీ, జయద్‌లు వ్యవసాయ పంట కాలాలు
- వ్యవసాయాభివృద్ధికి, కమ్యూనిటీ అభివృద్ధి పథకం, చిన్న రైతుల అభివృద్ధి సంస్థ, ఉపాంత, వ్యవసాయ కులీల అభివృద్ధి సంస్థ, సాంద్ర వ్యవసాయాభివృద్ధి పథకం, అధిక దిగుబడుల రకాల విత్తనాల పథకం, బహుళపంటల పథకాలు కొనసాగుతున్నాయి.
- పంటల ఉత్పత్తి పెరుగుదల కోసం అధిక దిగుబడినిచ్చే సంకరజాతి వంగడాలను అభివృద్ధి పరచడమే ''హరిత విప్లవం''.
- భారత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో జంతు సంపదకు ప్రముఖ పాత్ర ఉంది.
- ఆహారంతో పాటు పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా 'విదేశీ మారక ద్రవ్యం'

సమకూరుతోంది.

- వ్యవసాయంలో యాంత్రీకరణ తగినంతగా లేక పోవడం వల్ల సాంప్రదాయక వ్యవసాయ పద్ధతులను కొనసాగించడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత తగిన స్థాయిలో లేదు.
- ఆహార కొరత, ఆకలి, పౌష్టికాహార లోపం వంటి సమస్యలను అధిగమించేందుకు, నూతన వంగడాలతో అధిక దిగుబడులను సాధించి పేదరికాన్ని తగ్గించడమే 'హరిత విప్లవం' ముఖ్య ఉద్దేశ్యం.
- జంతుసంపద ద్వారా సమకూరుతున్న పాలు, మాంసం, గుడ్లు వంటి బలవర్ధకమైన ఆహారం పౌష్టికతను పెంచుతున్నాయి.

4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశంలో వ్యవసాయ ప్రాముఖ్యతను తెల్పండి.

భారతదేశంలో వ్యవసాయ ప్రాముఖ్యత

ఎ) గ్రామీణ భారత దేశంలో 2/3 మందికి వ్యవసాయం ప్రధాన వృత్తి. వ్యవసాయం వారి ప్రధాన ఆదాయ మార్గం.

బి) దేశస్థూల జాతీయాదాయంలో వ్యవసాయరంగం 30% ను సమకూరుస్తోంది.

సి) వ్యవసాయ రంగం ఆహారంతో పాటు పరిశ్రమలకు కావలసిన అనేక ముడి పదార్థలను సమకూరుస్తోంది.

డి) పలు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయటం ద్వారా చెప్పుకోదగ్గ 'విదేశీమారక ద్రవ్యం' లభిస్తోంది.

ఇ) వ్యవసాయం భారతీయుల జీవన విధానం. వ్యవసాయ కాలాలకు, పనులకు, ఉత్పత్తులకు అనుగుణంగా వివిధ భారతీయ సాంప్రదాయాలు, పండగలను ప్రజలు ఆచరిస్తున్నారు.

2. భారతీయ వ్యవసాయ ముఖ్యలక్షణాలు వివరించండి.

భారతదేశం – వ్యవసాయ ప్రధాన లక్షణాలు

1. భారత వ్యవసాయం ఎక్కువ వర్షాధార వ్యవసాయం
2. సేద్యపు భూమిలో సుమారు మూడింట ఒక వంతు భూమికి మాత్రమే నీటి పారుదల సౌకర్యం ఉంది.
3. వ్యవసాయ ఉత్పాదక శక్తి తక్కువగా ఉంది.
4. సంవత్సరం అంతటా పంటలని పండించడానికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి.
5. భూకమతాల పరిమాణం చిన్నవిగా ఉండడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉంది.
6. ఒకే సాగు భూమిలో రెండు, మూడు పంటలు పండిస్తున్నారు.
7. వ్యవసాయ యంత్రీకరణ తగిన స్థాయిలో లేదు. ఇప్పటికీ సంప్రదాయ బద్ధమైన వ్యవసాయ

పద్ధతులనే వ్యవసాయ దారులు ఆచరిస్తున్నారు.

8. భారతీయ రైతులు వివిధ రకాల ఆహార, పారిశ్రామిక పంటలని పండిస్తున్నారు.

9. మన వ్యవసాయంలో తోట పంటలు, వాణిజ్య పంటలు తగిన స్థాయిలో ఉత్పత్తవుతున్నాయి.

10. సంకర జాతి వ్యవసాయంతో వ్యవసాయ రంగంలో ఆధునీకరణ ప్రారంభమైంది.

3. భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి?

జ॥ భారతదేశం – వ్యవసాయం – సమస్యలు:

1. అనిశ్చిత వర్షపాతం
2. మృత్తికా క్రమక్షయం
3. చిన్న భూ కమతాలు
4. విస్తాపన వ్యవసాయం
5. నిరక్షరాస్యులైన రైతాంగం
6. ఎరువులు సక్రమంగా వాడక పోవడం
7. నీటి పారుదల వసతుల కొరత
8. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు
9. తగిన ఋణ సదుపాయం లేకపోవటం
10. మార్కెట్ వ్యవస్థల కొరత మొ॥ నవి.

4. హరిత విప్లవం అంటే ఏమిటి? దాని ఉద్దేశాలను వివరించండి?

జ॥ పంటల ఉత్పత్తి పెరగడానికి అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలను అభివృద్ధి చేయడమే 'హరిత విప్లవం'. ఆహార కొరత, ఆకలి, పౌష్టికాహార లోపాలు వంటి సమస్యలను అధిగమించడం ద్వారా దేశంలోని వ్యవసాయ రంగంలో స్థూలంగా మార్పు తీసుకు రావడం, నూతన వంగాడాలతో అధిక దిగుబడులను సాధించడం హరిత విప్లవ ప్రధాన లక్ష్యాలు.

బహుళైచ్ఛిక ప్రశ్నలు:

1. 'ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్టు' దేనికి సంబంధించింది

ఎ) పాలు బి) వరదలు సి) శస్త్ర చికిత్స డి) నీటి పారుదల

2. ఖరీఫ్ పంటల్లో అతి ముఖ్యమైనది

ఎ) వరి బి) గోధుమ సి) చిరు ధాన్యాలు డి) వేరుశనగ

3. 'హరిత విప్లవం' వల్ల ఏ పంట దిగుబడి పెరుగలేదు

ఎ) వరి బి) గోధుమ సి) పత్తి డి) మొక్కజొన్న

4. తేయాకు తోటలను అధికంగా ఉన్న రాష్ట్రం

ఎ) తమిళనాడు బి) పశ్చిమ బెంగాల్ సి) అస్సాం డి) కేరళ

5. **'వరి' ఎక్కువగా పండించే రాష్ట్రం**

ఎ) అస్సాం బి) పశ్చిమ బెంగాల్ సి) ఆంధ్ర ప్రదేశ్ డి) ఉత్తర ప్రదేశ్

6. **'నీలి విప్లవం' దేని ఉత్పత్తికి సంబంధించినది**

ఎ) చేపలు బి) పశువులు సి) కోళ్ళు డి) మేకలు

7. **పొగాకును పండించేందుకు అనువైన నేలలు**

ఎ) ఎర్ర బి) నల్ల రేగడి సి) ఒండ్రు డి) ఇసుక ఎడారి

8. **గిరిజనులు చేసే వ్యవసాయ విధానం**

ఎ) సాంద్ర బి) విస్తృత సి) పోడు, విస్తాపన డి) సూక్ష్మ

9. **సహజ రబ్బరు వృక్షాల పెంపకం ఎక్కువగా ఉన్న రాష్ట్రం**

ఎ) కేరళ బి) కర్ణాటక సి) తమిళనాడు డి) ఆంధ్ర ప్రదేశ్

10. **భారతదేశంలో వ్యవసాయం ప్రధానంగా ఏ పంటల నమూనా**

ఎ) వాణిజ్య బి) నూనె గింజలు సి) తోట డి) ఆహార ధాన్యపు

జవాబులు

1. ఎ 2. ఎ 3. సి 4. సి 5. బి 6. ఎ 7. బి 8. సి 9. ఎ 10. డి

ఖాళీలను పూరించండి.

1. గిరిజన వ్యవసాయాన్ని ..... అంటారు.
2. చేపల ఉత్పత్తిని పెంచడమే .....
3. ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్టు ..... ఉత్పత్తికి చెందినది
4. భారత ఆర్థిక వ్యవస్థకు ..... వెన్నెముక వంటిది.
5. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న నార పంట .....
6. ప్రపంచ తేయాకు పంటలో అగ్రస్థానంలో ఉన్న దేశం .....
7. మనదేశంలో పొగాకు అధికంగా పండించే రాష్ట్రం .....
8. భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా(శాతంలో) .....
9. శీతాకాలం పంట ఋతువును ..... అంటారు.
10. కాఫీ పంటకు ..... శీతోష్ణస్థితి అవసరం.
11. వ్యవసాయ ఆధునీకరణ అనగా ..... వ్యవసాయం
12. నైరుతి ఋతుపవన కాలంలో పంట ఋతువు .....
13. ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు ఏర్పడ్డ నూతన వ్యవసాయ పద్ధతి
14. భారతదేశంలో వ్యవసాయం ప్రధానంగా ..... పంటల నమూనా.

15. నల్లరేగడి మృత్తికలు ..... పంటకు అనువైనవి.

జవాబులు

1. విస్తాపన, పొడు వ్యవసాయం 2. నీలి విప్లవం 3. పాల 4. వ్యవసాయం 5. జనుము
6. భారతదేశం 7. ఆంధ్రప్రదేశ్ 8. 30% 9. రబీ 10. ఆర్ద్ర ఉష్ణ మండల
11. సంకర జాతి 12. ఖరీఫ్ 13. హరిత విప్లవం 14. బహుళ 15. పత్తి

జతపరచండి

గ్రూప్ ఎ

1.	నీలి విప్లవం	( )	ఎ) కొబ్బరి, రబ్బరు
2.	శ్వేత విప్లవం	( )	బి) పత్తి, పొగాకు
3.	హరిత విప్లవం	( )	సి) ఖరీఫ్, రబీ
4.	తోట పంటలు	( )	డి) సంకరజాతి వ్యవసాయం
5.	పంట ఋతువులు	( )	ఇ) వ్యవసాయాభివృద్ధి
			ఎఫ్) పాల ఉత్పత్తిని పెంచడం
			జి) చేపల ఉత్పత్తిని పెంచడం

జవాబులు

1. జి 2. ఎఫ్3. ఇ 4. ఎ 5. సి

గ్రూప్ బి

1.	ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్ట్	( )	ఎ) మొక్కజొన్న
2.	గిరిజనుల వ్యవసాయం	( )	బి) కేరళ, తమిళనాడు
3.	బలవర్ధక ఆహారం	( )	సి) చేపల పెంపకం
4.	సహజ రబ్బరు	( )	డి) పాల వెల్లువ
5.	గ్లూకోజ్	( )	ఇ) పోడు వ్యవసాయం
			ఎఫ్) పాలు, మాంసం, గుడ్లు
			జి) సంకర జాతి సేద్యం

జవాబులు

1. డి 2. ఇ 3. ఎఫ్ 4. బి 5. ఎ